


2లో

**ప్రభుత్వం మారినా.. ఇక్కడ పనిచేసే అధికారుల తీరు మారలేదు..!**


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

జులై : 16 మంగళవారం సంపుటి : 28 సంచిక : 170


# కార్యాలయాల్లో కనిపించని ఉద్యోగులు




- బోసిపోతున్న సచివాలయాలు
- సగానికి పైగా డుమ్మా కొడుతున్న సిబ్బంది
- మధ్యాహ్నం 12 గం. కు కూడా 60 శాతం హాజరు కాని వైనం

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) గ్రామ సచివాలయాల్లో ఉద్యోగుల దర్శనం కరువవుతుంది. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా అధికారులు సరిగా సచివాలయాల కు రాకపోవడంతో,ప్రజలు తమ పనుల కోసం అక్కడే తిష్ట వేయాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. దాదాపు సగం మంది ఉద్యోగస్తులు రోజువారీగా బయోమెట్రిక్ వేసి బయటకు వెళ్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తుంది. కొందరు ఉద్యోగస్తులు సచివాలయాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోని తమ కార్యాలయాల్లోనే ఉంటుండడంతో ప్రజలు సచివాలయం దగ్గర పని కాక మండల కేంద్రాలకు బారులు తీరుతున్న పరిస్థితి కనిపిస్తుంది. ముఖ్యంగా రెవిన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు,డిజిటల్ అసిస్టెంట్లు పల్లెల ముఖం చూడక వారాలు గడుస్తుంది. గత ప్రభుత్వం సచివాలయాల కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సచివాలయాల ద్వారా పాలన సాగించింది. తాజాగా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయాల వ్యవస్థను ఎలా నిర్వహిస్తారు అనే దానిపై మీమాంస నెలకొంది.ఇదే తడవుగా ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు ఇష్టారీతిన వ్యవహరిస్తుండడంతో ప్రజలు అగచాట్లు పడుతున్న వైనం మార్కాపురం డివిజన్లోని పలు మండలాల్లో కనిపిస్తుంది. సచివాలయాల పై పర్యవేక్షణ చేసేందుకు డివిజన్ స్థాయిలో డిఎల్డిఓ, మండల స్థాయిలో ఎంపీడీవో, ఈఓఆర్డి ఇలా ముగ్గురు అధికారులు ఉన్నప్పటికీ నామమాత్రంగానే తనిఖీలు చేస్తూ, ఇచ్చిన కాఫీ, టీ తాగి వెళ్తున్న పరిస్థితి కనిపిస్తుంది.సచివాలయాల్లో దాదాపు డజన్ మంది ఉద్యోగులు ఉంటున్నప్పటికీ వారికి పని మాత్రం కనిపించడం లేదు.అంతేకాదు సచివాలయాల వ్యవస్థ వచ్చిన తర్వాత మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో కూడా పని అంతంత మాత్రంగానే ఉంది. ఎంపీడీవో, ఈఓఆర్డి రోజు వారిగా తనిఖీలు చేస్తూ,తమ సిబ్బందిని కూడా వెంట తిప్పుకునే అవకాశం ఉన్నప్పటికీ, వారంతా కార్యాలయాల్లో పిచ్చాపాటి మాట్లాడడం తప్పా చేసే పని కూడా కనిపించడం లేదు.సచివాలయాల్లో ఆన్లైన్ హాజరు ఉన్నప్పటికీ, మధ్యాహ్నం 12 గంటల వరకు 60 శాతం హాజరు కూడా కనిపించడం లేదు.బయోమెట్రిక్ సిస్టం లో లొసుగులను కొందరు సొంతం చేసుకొని, హాజరు విషయంలో తమకు అనుకూలంగా మార్చుకుంటున్న వైనం ఇది. దీనిపైన ఉన్నతాధికారులు దృష్టి సారించక పోవడం, ప్రజల ఇబ్బందులను పట్టించుకోక పోవడంతో సచివాలయ వ్యవస్థ కాస్త పక్కదారి పట్టినట్లుగా భావించవచ్చు.రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఇంకా బ్యాన్ ఎత్తివేయక పోయినా, మార్కాపురం పురపాలక సంఘ పరిధిలోని సచివాలయంలో అయితే ఉద్యోగుల బదిలీలు యధేచ్ఛగా సాగుతున్నాయి. దీనిపై ఇతర శాఖల అధికారులు విస్మయం 2లో

## దామచర్ల ఆంజనేయులు కు

# ఘన నివాళి



అగ్ని న్యూస్,ఒంగోలు: తెలుగు దేశం పార్టీ నాయకులు, రాష్ట్ర మాజీ మంత్రి,స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 95వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దామచర్ల విగ్రహానికి అయన మనమడు,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, టీడీపీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనాల మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు టిడిపిలో కొన సాగి పేద ప్రజలకు అండగా ఉన్న గొప్ప నేత దామచర్ల ఆంజనేయులు అని ఆయన సేవలను కొనియాడారు. దామచర్ల ఆంజనేయులు జిల్లా పార్టీ అధ్యక్షులుగా వున్న కాలంలో ఆయనతో పాటు కలసి పనిచేసే అవకాశం రావడం నేను అదృష్టంగా భావిస్తున్నానని శాసనాల వీరబ్రహ్మం అన్నారు.

# పార్టీ మారే ప్రసక్తే లేదు




అగ్ని న్యూస్,ఒంగోలు: తాను పార్టీ మారుతా అంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తాను పార్టీ మారే ప్రసక్తే లేదని ఒంగోలు మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.సోమవారం ఆయన ఒంగోలు లో మీడియాతో మాట్లాడారు. వేరే పార్టీ లో చేరానని,వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోనే ఉంటానని అన్నారు. 2లో

## సిఎం కార్యాలయ చీఫ్ సెక్యూరిటీ విభాగం అధికారిగా డాక్టర్ యశ్వంత్



అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ విభాగం అధికారిగా డీఎస్పీ డాక్టర్ టి.యశ్వంత్ నియమితులయ్యారు. యశ్వంత్ గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా పుత్తూరు, ఉమ్మడి అనంతపురం జిల్లా పుట్టపర్తి,తిరుపతి వెస్ట్, జమ్మలమడుగు సబ్ డివిజన్ల కు డిఎస్పీ గా పని చేశారు. ఈయన డీఎస్పీ గా పని చేసిన పలు ప్రాంతాల్లో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. ముఖ్యంగా పుత్తూరు డిఎస్పీ గా పనిచేసిన సమయంలో ఎర్రచందనం స్మగ్లర్లను చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. రాష్ట్రంలోనే సమస్యాత్మకంగా పేరొందిన జమ్మలమడుగు సబ్ డివిజన్ లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా సమర్ధవంతంగా బాధ్యతలను నిర్వర్తించారు. దీంతో ఆయన పోలీసు ఉన్నతాధికారుల నుండి ప్రశంసలు 2లో

## ప్రభుత్వం మారినా.. ఇక్కడ పనిచేసే అధికారుల తీరు మారలేదు..!

మొదటి పేజీ తరువాయి

మార్కాపురం: మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంలో గల సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో పనిచేసే వాళ్ళు సరిగా కార్యాలయం కు రావడం లేదు అని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ గ్రామం అప్పటి మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యుని సొంత గ్రామం. ఇక్కడ పనిచేసే అధికారులు సోమవారం తప్ప కార్యాలయాలకు హాజరు కారు. వచ్చినా కూడా పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ తప్ప మిగిలిన ఉద్యోగులు హాజరు కావడం లేదు అని సమాచారం. మొన్నటి వరకు ఇక్కడ గత ప్రభుత్వ ఎమ్మెల్యే సొంత గ్రామం అయినందున మండల అధికారులు ఈ కార్యాలయాల వైపు కన్నెత్తి చూసేవారు కాదు. ఇక కొందరు రెవెన్యూ అధికారులు తహశీల్దార్ కార్యాలయం వద్ద కనిపించడం లేదు. గ్రామంలో ప్రజలు రెవెన్యూ అధికారి కోసం మండల తహసీల్దార్ కార్యాయం వద్ద పడిగాపులు కాస్తున్నారు ఇప్పటికైనా మండల అధికారులు గ్రామంలో పనిచేసే అధికారుల మీద దృష్టిపెట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.సచివాలయంలో ఉన్నా రమ్మని చెప్పా... విఆర్ఓ కొండేపల్లి సచివాలయం విఆర్ఓ మల్లేశ్వరి ని వివరణ కోరగా, తాను గ్రామ సచివాలయం లో ఉన్నా అని, మండల కార్యాలయం లో ఎదురు చూడవద్దని,కొండేపల్లి కి రమ్మని చెప్పా అని తెలిపారు. గ్రామ సచివాలయానికి రోజు వెళుతున్నామని,అవసరం ఉన్నప్పుడు మండల తహశీల్దార్ కార్యాలయంకు వెళ్తానని చెప్పారు.

## కార్యాలయాల్లో కనిపించని ఉద్యోగులు

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు.ఒక సచివాలయం నుండి మరో సచివాలయానికి బదిలీ చేసే అధికారం వీరికి లేకపోయినప్పటికీ, ఇష్టారీతిన బదిలీలు చేస్తున్న వైఖరి ఇక్కడ చూడవచ్చు. తమకు అనుకూలమైన వారిని ఉంచుకొని మిగతా వారిని ఇతర సచివాలయాల కు బదిలీ చేస్తుండడం పట్ల సచివాలయ సిబ్బంది కూడా ఆవేదన
వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం సచివాలయాల్లో జరుగుతున్న పనితీరును, సచివాలయం సిబ్బంది చేస్తున్న పనిని బేరీజు చేసుకొని, వారికి సరైన పని, సరైన సమయంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు. మరి ఎన్డీఏ ప్రభుత్వం సచివాలయాల వ్యవస్థ పట్ల ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## పార్టీ మారే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

కొందరు టీడీపీ నాయకులు తనపై,తన కుమారునిపై తప్పుడు ప్రచారం చేస్తూ ఫ్లెక్సీలు వేశారని, ఇది పిరికిపందల చర్య అని విమర్శించారు. కార్యకర్తలను కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతా అని అన్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు గా జిల్లాలోని నాయకులకే అవకాశం ఇవ్వాలని వ్యాఖ్యానించారు.

## సిఎం కార్యాలయ చీఫ్ సెక్యూరిటీ విభాగం అధికారిగా డాక్టర్ యశ్వంత్

మొదటి పేజీ తరువాయి

కూడా పొందారు. ఈయన పనిచేసిన నాలుగు సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడుతూ ఇటు ప్రజలతో అటు అధికారుల్లో నూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.డీఎస్పీ యశ్వంత్ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు తంగిరాల నాగ జగన్నాథ్, మండల విద్యాశాఖాధికారి శార్వాణి దంపతుల కుమారుడు అనే విషయం అందరికి తెలిసిందే.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# తిరుపతి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బరాయుడు



అగ్ని న్యూస్,తిరుపతి: తిరుపతి జిల్లా ఎస్పీ గా సుబ్బరాయుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పోలీసింగ్ ను అమలు చేసి, తిరుపతి జిల్లా ప్రతిష్టను పెంపొందింపచేస్తామని అన్నారు.ప్రజల సహకారంతో శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తాం అని అన్నారు.శ్రీవారి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, శాంతి భద్రతల పరిరక్షణకు మరింత పటిష్టంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ప్రజలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.చట్టానికి లోబడి పోలీస్ శాఖ పనిచేస్తుంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.కాగాసోమవారం తిరుపతి జిల్లా నూతన ఎస్పీగా ఎల్. సుబ్బ రాయుడు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా ఎస్పీ కి జిల్లా అదనపు ఎస్పీలు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ఆగస్టు నెలాఖరుకు శ్రీశైలం, నాగార్జున సాగర్లు నిండే అవకాశం...!



అగ్ని న్యూస్, విజయవాడ: పశ్చిమ కనుమల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో కృష్ణా నదిపై కర్ణాటక నిర్మించిన ఆల్మట్టి జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. రేపు ఉదయానికి ఇన్ ఫ్లో లక్ష క్యూసెక్కులను దాటే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆల్మట్టిలో నీటి నిల్వ 85 టిఎంసీలకు చేరింది. పూర్తి సామర్థ్యం 130 టీఎంసీలు. శుక్రవారం నాటికి రిజర్వాయర్ గేట్లు తెరిచే అవకాశం ఉంది. ఎగువ నుంచి భారీ వరద వస్తోందని సెంట్రల్ వాటర్ కమిషన్ నుంచి హెచ్చరిక అందడంతో జలవిద్యుత్తు కేంద్రాల్లో ఉత్పాదన ప్రారంభించారు. ఆల్మట్టికి పోటెత్తుతున్న వరద మరో వారం రోజులు ఇలాగే కొనసాగితే శ్రీశైలానికి నీటి రాక మొదలవుతుంది. ఆగస్టు చివరి నాటికి శ్రీశైలం, నాగార్జున జలాశయాలు నిండే అవకాశం ఉంది. ఆల్మట్టి దిగువన ఉన్న నారాయణపుర జలాశయంలో 25 టిఎంసీల ఖాళీ ఉంది. దాని కింద ఉన్న తెలంగాణాలోని జూరాల జలాశయం నీటి నిల్వ స్థానిక వర్షాలతో దాదాపు గా పూర్తి స్థాయికి చేరింది. అల్మట్టి, నారాయణపుర రిజర్వాయర్ల గేట్లు తెరిస్తే జూరాలలో జలవిద్యుత్తు కేంద్రాలను వినియోగంలోకి తెస్తారు. కృష్ణా ఉపనదలు తుంగ, భద్ర నదులపై రిజర్వాయర్లు వేగంగా నిండుతున్నాయి.

పంతులు
మెన్స్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# మార్కాపురంలో ట్రాఫిక్ కష్టాలు



అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ రిజిస్టర్ కార్యాలయం రహదారిలోని వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రోడ్లకు ఇరు ప్రక్కల ద్విచక్ర వాహనాలు పెట్టడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతొంది. ఎన్ఎస్ నగర్ లో వైద్యశాలలు ఎక్కువగా ఉండడం వలన వైద్యశాలలకు వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పొదిలి మండలంలో సెల్ ఫోన్ల చోరీపై స్పెషల్ డ్రైవ్






అగ్ని న్యూస్,పొదిలి: సెల్ ఫోన్ల చోరీపై వారం రోజులుగా ఎస్సై జి. కోటయ్య ప్రత్యేక బృందంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చోరీకి గురైన 15 ఫోన్లను రికవరీ చేశారు. పోన్ లు పోగొట్టుకున్న బాధితులకు సమాచారం అందించి స్టేషన్ లో సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సెల్ పోన్ బాధితులు పోలీసు శాఖ చొరవ తీసుకుని ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం వల్ల తమ ఫోన్లు మళ్ళీ తిరిగి తమకు వచ్చాయని హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సై కి, పోలీసు సిబ్బందికి ధన్య వాదాలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వినోద కార్యక్రమాలు



అగ్ని న్యూస్,మార్కాపురం: వాసవి క్లబ్ మార్కాపురం వారి ఆధ్వర్యంలో ఆదివారం వాసవి కుటుంబ సభ్యులందరికీ ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా స్థానిక సాయి బాలాజీ థియేటర్ భారతీయుడు 2 సినిమా 2 షోలు ఏర్పాటు చేసారు. అందరు సభ్యులు కుటుంబ సమేతంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ కుటుంబ సభ్యులతో, సీనియర్ నాయకులతో గుర్తుండి పోయేలా అందరూ కలిసి ఫోటోలు తీసుకున్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

# ఐఐఐటి లో సీట్లు సాధించిన మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదివిన 6 మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ బి వేణుగోపాల్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులైన సింగంశెట్టి శేషముని, నాగపోగు ప్రేమ కుమార్ లకు నూజివీడు త్రిబుల్ ఐటీ లో, అలాగే మున్నంగి శిరీష, గోమసాని మాధవిలకు ఒంగోలు త్రిబుల్ ఐటీ లో, దుక్కి కీర్తి రెడ్డి శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ అద్భుత విజయానికి కృషి చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

# 17 న జిల్లా రేషన్ డీలర్స్ సర్వ సభ్య సమావేశం

అగ్ని న్యూస్,ఒంగోలు: రాష్ట్ర రేషన్ డీలర్స్ సమాఖ్య అధ్యక్షులు దివి లీలామాధవరావు ఆదేశాలు అనుసరించి 17 వ తారీఖున ఒంగోలు కాపు కళ్యాణ మండపం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామాచర్ల జనర్దన్ లు ముఖ్య అతిథులుగా జిల్లా రేషన్ డీలర్స్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ప్రకాశం జిల్లా రేషన్ డీలర్స్ సంఘం నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజక వర్గాలు, గ్రామ, మండలాలలో ఉన్న డీలర్స్ పాల్గొనాలని వారు తెలిపారు. డీలర్ల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లి ప్రభుత్వం తరుపున మన సమస్యలు పరిష్కారం చేయటానికి కంకణం కట్టుకొని ఎపటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళుతున్న రాష్ట్ర నాయకులు దివి లీలా మాధవరావు ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారని కావున జిల్లాలో ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని వారు కోరారు.

# రోడ్డు ఆక్రమించి రాత్రికి రాత్రే బంకులు ఏర్పాటు



**- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**

అగ్ని న్యూస్,మార్కాపురం: సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర అసలే పార్కింగ్ ప్లేస్ లేక వాహనదారులు ఇబ్బంది పడుతుంటే రాత్రికి రాత్రి సబ్ రిజిస్టర్ కార్యాలయం దగ్గర బంకు ఏర్పాటు చేయడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇంత జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు సబ్ రిజిస్టర్ కార్యాలయం రోడ్డులో వాహనాలు ఎక్కువ సంఖ్యలో తిరుగుతూ ఉండడం వలన ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. అదేవిధంగా అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి బంకులు ఏర్పాటు చేయడం వలన వాహనదారులకు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ఎన్ ఎస్ నగర్ లో ప్రైవేటు వైద్యశాలలు ఉండడం వలన పలువురు రోగులు, ఆంబులెన్స్ వంటి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. కావున సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదిగిన ఇక్కడ రాత్రికి రాత్రి ఏర్పాటుచేసిన బంకును తొలగించి ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## హిమాన్షు శుక్లా తో ఏ పి యు డబ్ల్యూ జే భేటీ



అగ్ని న్యూస్, అమరావతి: సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా తో ఏ పి యు డబ్ల్యూ జే రాష్ట్ర నాయకత్వ బృందం సోమవారం భేటీ అయ్యింది. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనియన్ అందచేసిన 15 అంశాల వినతిపత్రం లోని అన్ని అంశాల గురించి హిమాన్షు శుక్లా వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందరికీ అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు , ప్రమాదభీమా వంటి తక్షణ సమస్యలపై దృష్టి సారించాలని యూనియన్ నాయకులు కోరారు. సుమారు అరగంట సేపు అన్ని అంశాలపై వివరమైన చర్చ జరిగింది. భేటీలో ఏ పి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐ.జే.యు. జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, విజయవాడ అర్బన్ శాఖ కార్యదర్శి దారం వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

**- ఎమ్మెల్యే అశోక్ రెడ్డి**



అగ్ని న్యూస్, బేస్తవారిపేట: మండల అభివృద్ధి కార్యాలయం లో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ బేస్తవారిపేట మండల ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. బేస్తవారిపేట మండల అభివృద్ధికి కట్టుబడి అధికారులు అందుకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓసూరారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో పనిచేసే కార్మికులకు ఎమ్మెల్యే దుస్తులను పంపిణీ చేశారు.



## ఇనుప స్థంభం స్థానంలో మరో స్థంభం వేయండి మహాప్రభో..!

అగ్ని న్యూస్,గిద్దలూరు: ఇనుప స్తంభానికి విద్యుత్ ప్రసారం జరిగి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయంతో తిరుగుతున్నామని, పట్టణంలోని 10 వ వార్డు శర్మ వీధి ప్రజలు వాపోతున్నారు. వినాయక స్వామి దేవస్థానం వద్ద కరెంట్ ఇనుప స్థంభం వర్షం కారణంగా ఎర్త్ అవుతుందని ఇనుప స్థంభంకు ఇరు వైపులా పైపు తొడిగి తాత్కాలిక ఏర్పాటు చేశామనీ ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే ఇనుప స్థంభం తొలగించి ఆస్థానంలో సిమెంట్ స్థంభం వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా స్వర్గీయ చమన్ జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం: దూదేకుల ముద్దుబిడ్డ, అనంతపురం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్గీయ చమన్ 68వ జయంతి వేడుకలను సోమవారం మార్కాపురం లోని ఏబీఎం కాంపౌండ్ లోని దూదేకుల మస్తానయ్య కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్గీయ చమన్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా టి.యన్.టి.యు.సి. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, రాష్ట్ర నూర్ భాషా సంఘం ఉపాధ్యక్షులు దూదేకుల మస్తానయ్య మాట్లాడుతూ స్వర్గీయ చమన్ పరిటాల రవి ముఖ్య అనుచరులుగా కొనసాగుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ దూదేకుల కులస్తుల అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలవడం జరిగిందని అన్నారు. స్వర్గీయ చమన్ ఆశయాలకు అనుగుణంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అడుగుజాడలలో కొనసాగుతూ జిల్లాలో దూదేకుల కులస్తుల అభివృద్ధికి తన శాయ శక్తుల పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ నూరు భాషా సంఘం కార్యదర్శి దూదేకుల గురవయ్య, నూర్ భాషా సంఘం మార్కాపురం పట్టణ అధ్యక్షులు దూదేకుల బాబు సాహెబ్, మండల అధ్యక్షులు దూదేకుల చిన్న కాసిం, దూదేకుల బికారి, బియ్యం కాసిం, దూదేకుల పెద్ద హుస్సేన్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డులు



### - పంట సాగు దారు హక్కు పై కౌలు రైతులకు అవగాహన

అగ్ని న్యూస్,మార్కాపురం: దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డులు అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు.మండలంలోని నికరంపల్లి, నాగులవరం, మాల్యవంతునిపాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన కౌలు రైతులకు పంట సాగు దారు హక్కు పత్రం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, కావున గ్రామంలోని కౌలు రైతులు మీ యొక్క దరఖాస్తులను వీ.ఆర్.ఓ లకు ఇవ్వాలని తెలియజేసారు. పంట రుణాలు, ఈ- పంట నమోదు, పంట నష్టపరిహారం, పంటల భీమా, పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అందిస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో నికరంపల్లి, నాగులవరం, మాల్యవంతునిపాడు గ్రామాల వీ.ఆర్.ఓ లు, వీ.ఏ.ఏ లు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ కు ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్ లక్ష విరాళం



అగ్ని న్యూస్,ఒంగోలు: గత ప్రభుత్వంలో స్థానిక ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన 4 అన్నా క్యాంటీలను ఏర్పాటు చేయగా వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు అయితే,కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంతవరకు వుండకుండా పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్దన్ వారి స్వంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించారు. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 29 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్ ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్దన్ ఆకలి తీరుస్తున్నారు.సోమవారం ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్ తరపున అన్నా క్యాంటిన్ కు 100000.00 (లక్ష రూపాయలు) అందజేశారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు గోల్డ్ మార్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాతా ప్రసాద్, సెక్రటరీ పేర్ల రమేష్, ట్రీజరర్ బి.శంకర్, స్పీకర్ జి. చెంచు రామరావు, జి రామ కృష్ణ , ఐ.రాజ్ కుమార్, పుట్లూరి సురేష్, సి హెచ్ యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతులకు అవగాహణ కల్పించిన వీఆర్వో వెంగళ్ రెడ్డి



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని బీ చెర్లో పల్లె గ్రామం యందు గ్రామ రెవెన్యూ అధికారి వెంగళ్ రెడ్డి అధ్యక్షతన కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రంపై అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని, కావున గ్రామంలోని కౌలు రైతులు మీ యొక్క ధరకాస్తులను వీ.ఆర్.ఓ లకు ఇవ్వాలని తెలియజేసారు. దరఖాస్తు చేసుకున్న 3 రోజులలో కౌలు కార్డులు ఇస్తారని తెలియజేసారు. పంట రుణాలు, ఈ- పంట నమోదు, పంట నష్టపరిహారం, పంటల భీమా, పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీ.ఏ.ఏ లాల రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు

# బీ.చెర్లోపల్లె లో కౌలు రైతు కార్డుల జారీ పై అవగాహన



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని పెద్దారవీడు , బీ.చర్లోపల్లి రైతు సేవా కేంద్రంలో పంట సాగు దారు హక్కు పత్రం పైన వ్యవసాయ,రెవెన్యూ శాఖల సమన్వయంతో తహసిల్దార్ దాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకోవడం వల్ల కౌలు రైతులు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు అట్టి వాటిని సబ్సిడీలో పొందడమే కాక పంట నష్టం, ఇన్పుట్ సబ్సిడీ, ఫసల్ బీమా వంటివి కూడా అందజేయబడతాయని తెలిపారు. సిసిఆర్సి కార్డు ఇచ్చే భూ యజమాని ఎటువంటి ఆందోళన చెందడం అవసరం లేదని అది కేవలం 11 నెలలు మాత్రమే పనిచేస్తుందని యజమాని నిశ్చింతగా కౌలుదారుడు కార్డు లబ్ధి పొందేలా చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా మన మండలంలో 1023 సిసిఆర్సి సీసీఆర్సి కార్డులు టార్గెట్ ఇవ్వబడిందని కావున సకాలంలో ఇది చేరుకోవాలని తెలియజేశారు. సిసిఆర్సి కార్డులు కావాల్సిన రైతులు మీ గ్రామంలోని విఆర్ఓ వెంగల్ రెడ్డి ని సంప్రదించి కార్డు అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు. పెద్దారవీడు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో కందులు, మినుములు కావలసిన రైతులు వెంటనే నమోదు చేయించుకొని డబ్బులు కట్టిన ఎడల రెండు రోజులలో విత్తనాలు మీకు అందజేయబడతాయని తెలిపారు. ఎల్ ఆర్ జి-52 అనే కందుల రకం ఏపీ సీడ్స్ నుంచి మనకు అందుబాటులో ఉందని ఇది కేజీ ధర 139.80 రూ ..కాగ మనకు 30 శాతం సబ్సిడీలో 97.86 రూపాయలకి రైతులకు అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని రైతులు మరింత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్, వీఆర్వో వెంగళ రెడ్డి వ్యవసాయ సహాయకులు లాల రవి, ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## రాజీనామాల రాద్ధాంతం - వింత పోకడలు పోతున్న రాజకీయ

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలో అంతర్గత పోరు మొదలైంది.... ప్రభుత్వం మాది గత ప్రభుత్వంలో బాధ్యులుగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు తప్పనిసరిగా రాజీనామాలు చేయాల్సిందే అని కొందరు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. న్యాయబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన తాము రాజీనామాలు చేయవలసిన అగత్యం ఎలా ఉందంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు మారిన వెంటనే క్రింది స్థాయి వర్గాలకు చెందిన తాము రాజీనామాలు చేయాలా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. నియోజక వర్గంలో గతంలో అన్ని పాఠశాలల్లో క్రింది స్థాయి వర్గానికి చెందిన కొందరు బాధ్యులుగా ఉన్నారు.కుకింగ్ ఏజెన్సీ లతో పాటు వాచ్మెన్ పోస్టులలో సైతం వారు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఆయా శాఖ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే స్థానికంగా ఉన్న కొందరు ప్రభుత్వం మాది గత ప్రభుత్వంలో ఔట్సోర్సింగ్ లో ఉన్న ప్రతి ఒక్కరు తమ విధులకు రాజీనామాలు చేయాలని ఆదేశాలు జారీ చేయడం విశేషం. ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు కేవలం పొట్టకూటికోసం విధులు నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం మారిన వెంటనే ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై ప్రతాపం చూపడం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఏనాడూ తాము ఇటువంటి అరాచకాలు చూడలేదని వారు వాపోతున్నారు. నియోజక వర్గం లోని అన్ని కార్యాలయాలలో తాము తెదేపా నాయకుల మంటూ కొందరు బాధ్యులుగా ఉన్న వారిని రాజీనామాలు చేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. క్షేత్ర సహాయకులు డీలర్లు ముఖ్యంగా వారిలో ఉన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇతరులను ఇబ్బందులకు గురి చేయలేదని కానీ స్థానికంగా ఉన్న నాయకులు కానీ అధికారులు కానీ తమకు ఆదేశాలు జారీ చేయలేదని కానీ కొందరు మాత్రం తమపై ప్రతాపం చూపటం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలలో అధికారం చేపట్టిన వెంటనే ఇతరులు రాజీనామా చేస్తూనే ఉంటానని కానీ తమ తప్పిదం లేకుండా రాజీనామాలు చేయాలని తమను ఇబ్బందులకు గురి చేయడం తగదని వారిని అంటున్నారు. ఈ విషయమై శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గంలోని ఏ ఒక్కరూ రాజీనామాలు చేయవలసిన అవసరం లేదని ఏ విషయమైనా తాను ముందుండి మీ సమస్యలు పరిష్కరిస్తానని బహిరంగంగా హామీ ఇచ్చారు. మన తప్పిదం ఉంటేనే రాజీనామాలు చేయాలని, అలా కాని పక్షంలో ముందస్తుగా రాజీనామాలు చేయవద్దంటూ ఆయా సిబ్బందిని కోరి ఉన్నారు.మొత్తం మీద నియోజకవర్గంలో రాజీనామాలు చేయాలంటూ అధికారపక్షం, చేయవద్దంటూ శాసనసభ్యులు ఆదేశాలు జారీ చేసి ఉండడంతో ప్రస్తుతం బాధ్యులుగా ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు క్షేత్ర సహాయకులు డీలర్లు తమ రాజీనామాల ప్రక్రియను ఉపసంహరించు కుంటున్నారని వార్తలు నియోజకవర్గంలో వినపడుతున్నాయి. మరి నియోజకవర్గంలో రేపు ఏమి జరగనుందో వేచి చూడాలి.

## ప్రభుత్వ వైద్యశాల గేట్ల ముందు ఆక్రమణలు తొలగించండి

### - టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండల కేంద్రం లోని ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం రోగులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు.వైద్యశాల కాంపౌండ్ గోడకు గతంలో 2గేట్లు ఉన్నాయి. గేట్లు మూత వేసి బడ్డీ షాప్ లు పెట్టుకున్నారు. ఆ షాపులను తొలగించి ఆ రెండు గేట్లను ఓపెన్ చేయించాలని సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వరి కి, మండల తె దే పా నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బట్టు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ, కళ్ళే ఏడుకొండలు, పొందుగుల రామిరెడ్డి, బాలు నాయక్, తదితరులు ఉన్నారు.



# ఉమ్మడి కార్యాచరణ తో అభివృద్ధి కి బాటలు వేద్దాం

**- ప్రభుత్వ కార్యక్రమాలకు ఆర్డీటీ సహకారం అవసరం**

**- మంత్రి లోకేష్**



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం పూర్తిగా అందిస్తామని ఆర్డీటీ (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో ఆదివారం రాత్రి విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మంగళగిరి చేనేత శాలువాతో ఫెర్రర్‌ని సత్కరించారు. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డీటీ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం అని మంత్రి పేర్కొన్నారు. 1969లో విన్సెంట్ ఫెర్రర్ ప్రారంభించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 3 వేల గ్రామాల్లో అందిస్తున్న సేవలను మంత్రి కొనియాడారు. వేల కోట్ల ఖర్చుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పల్లెల్లో ఆసుపత్రులు నిర్మాణం, పేదలకు ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో తాగునీటి సదుపాయం కల్పించిన ఆర్డీటీ ప్రభుత్వానికి సమాంతరంగా ప్రజలకు సేవలు అందిస్తోందని ప్రశంసించారు. యువగళం పాదయాత్రలో ఆర్డీటీ కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డీటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పనిచేద్దాం అని ప్రతిపాదించారు. ఉపాధి కల్పన, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, యువతకు స్కిల్ డెవలప్మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు వంటి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సహకారం అందించాలని మంత్రి కోరారు. ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన ఆర్డీటీ నిర్వాహకులు ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకొని ప్రభుత్వంతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, సేవా, మౌలిక సదుపాయాల కల్పన కోసం పనిచేస్తామన్నారు. ఈ ఇరువురి కలయిక తో వెనుక బడిన నల్లమల సమీప ప్రాంతాలలో అభివృద్ధికి బాటలు పడాలని పలువురు గిరిజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)